# జవరాలు

## జానకీదేవి

హైదరాబాద్‌లో సియం కాన్ఫరెన్సుకు వెళ్ళి రెండు రోజు లుండవలసి వచ్చింది జిల్లా రెవెన్యూ డి సి బి కన్‌సాలిడేటెడ్ రిపోర్ట్సులు ఎడ్యుకేషన్ గ్రాంటుకు ప్రపోజల్సు ఫుడ్ ఫర్ వర్క్సు గ్రాంట్సు వగైరా విషయాలపై నివేదికలు సమర్పించి మూడో రోజున తిరుగు ప్రయాణమై విశాఖపట్నం చేరుకున్నాను

జాయింటు కలెక్టర్ డి ఎస్ ఒ డి ఇ ఒ డి డి ఒ లతో ఆఫీసుల పరిపాలనపై ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేసి క్వార్టర్సుకు వచ్చాను

నమస్కారం బాబుగారు స్నానం చేయండి! నీళ్ళు సిద్ధంగా పెట్టాను! రామస్వామి వినయంగా చెప్పాడు

నేను ఊఁ కొట్టి బాత్‌రూం వైపు వెళ్ళాను

బాత్‌రూం నుండి వచ్చి రామస్వామి యిచ్చిన టీ తాగి టేబుల్‌పై వున్న పేపర్లు చూడసాగాను

నాకు పరిచయమైన దస్తూరి! మనస్సు ఆనందంతో వూగిసలాడింది కవరు చించి లోపలి కాగితం మడత విప్పాను

డియర్ ప్రదీప్!

క్షేమంగా వున్నావని తలుస్తున్నాను- నేను క్షేమంగా వున్నాను- నిన్ను చూచి చాన్నాళ్ళయింది చదువుకునే రోజుల్లోనే హాయిగా వుంది ఇపుడేమో సంసారం వృత్తి బాధ్యత తీరిక లేని జీవితం! నిన్ను చూడాలని పిస్తుంది నీవు నాకు మంచి స్నేహితుడివి నీలో ఏదో గొప్ప భావన వుంది అది నాకు మాత్రమే తెలుసు నీవు ఉద్యోగరీత్యా ఉన్నత శిఖరా లందుకున్నావు- ఆ తృప్తి ఆనందం నన్ను ఎల్లపుడూ సంతోష పెడతాయి- శుక్రవారం సాయంకాలానికి విశాఖపట్నం చేరుకుంటాము- మాలతి కూడ వస్తుంది దయచేసి మరెక్కడికీ క్యాంపులు వెళ్ళవద్దు- హెడ్ క్వార్టర్సులోనే వుండగోర్తాను- మా ప్రయాణం బై ఎయిర్

ఇట్లు
నందకిషోర్

ఉత్తరం మడుస్తూ నవ్వుకున్నాను- హైద్రాబాద్ నుండి వచ్చిన నాకూ కాస్త రిలీఫ్‌గా వుంటుందిలే! మంచి సమయంలో వస్తున్నారు-

అయ్యగారూ! భోజనం వడ్డిస్తాను?

వడ్డించు!

రాత్రి సమయం బంగళా వరండాలో పడుకున్నాను పిల్లగాలి తెరలు తెరలుగా శరీరాన్ని తాకుతున్నాయి నైట్ క్వీన్ సువాసనలు వెదజల్లుతుంది- విరజాజిలు సన్నజాజులు పొగడలు పున్నాగ పూల సౌరభంతో ఆ ప్రదేశమంతా గుబాళిస్తుంది- మనస్సంతా ఏదో దివ్యానుభూతి పొందుతుంది

టి వి లో రజని పాడుతుందని ఎనౌన్సరు చెప్పింది రజని పాడుతూంది ఆర్కెస్ట్రాతో!

నన్ను మరువకురా ఓ చిలిపి చెలికాడా!
నీ బాసలన్నీ నీటి మూటలేరా!
ఏలుకోరావా! నన్ను నీ ఎదలోన!
ఎంత కాలమురా ఈ నిరీక్షణా!

నన్ను

నీలాల మబ్బుల్లో చంద్రుడా!
మదిలోని నీ బాస తెలుపరా!
జవరాలి ప్రేమను ఎరుగరా!
ప్రియురాలిపై ప్రేమ నిలుపరా!

నన్ను

దయలేనివాడవురా ఓ చంద్రుడా!
నల్ల మబ్బుల మాటు దాగెదవు ఏలరా!
రావయ్య రావయ్య వేగిరం రారా!
ప్రియురాలి విరహాగ్ని చల్లార్పరారా!

నన్ను

భగవంతుడు వేయి కోకిలల కంఠస్వరాలు ఒకటిగా జేసి ఈమె స్వరపేటికలో అమర్చి వుంటాడు- ఎంత మనోహరంగా పాడింది! ఆమె పూర్వ జన్మ సుకృతం- వీణారావం కంటె సన్నని రాగం! పాటలోని భావం ఎంత మధురంగా ఆలాపించినది? ఏదో లోకంలో విడిచి పెట్టినట్టుంది- మలయ పర్వత లోయలలో విహరించినట్టున్న ఆ పల్లవి! ఆహా! అద్భుతం!

తన చిన్ననాటి రోజులు- ప్రాథమిక పాఠశాలలో చదువుకునే రోజులు- తను పేద కుటుంబంలో పుట్టాడు- తన తండ్రి ఇంటి పరిస్థితి పట్టించుకునే వాడు కాదు అమ్మ మనస్సు మంచిది బట్టల మిషనుతో ఇరుగు పొరుగు వారికి బట్టలు కుట్టి సంసారాన్ని పోషించేది తన తండ్రి ఒట్టి సోమరిపోతు- పని చేసేవాడు కాదు అమ్మ సంపాదనతో ఇల్లు గడిచేది కాదు నాన్న మంచివాడు కాదు మంచి చెడుల కలయికయే ఈ సృష్టిధర్మం కాబోలు!

రజని నందకిషోర్ చెల్లెలు- వారు ధనవంతులు ఖరీదైన బట్టలు ధరించి బడికి వచ్చేవారు వాళ్ళ నాన్న పెదకాపు బలరామయ్య గారు- పెద్ద రైతు- ఊరికి పెద్ద కాపు ఊరిలో తగవులాటలు రచ్చబండకాడ పెద్ద కాపు తీర్చాల్సిందే! ఆయన మాట వేదవాక్కు ఆయన ధనవంతుడే కాకుండా ధర్మాత్ముడు కూడ పరమ దయామయుడు

నేను రజని నందకిషోర్ ముగ్గురం ఒకే క్లాసులో వుండేవారము- చదువులో ఫస్టు! బడిలో బెస్టు! ఒకరికొకరం పోటీపడి చదివే వాళ్ళం!

రజని కంఠం అద్భుతం! ఆడపిల్లల్లో దేవుని ప్రార్థన గీతాలు పాడటంలో ఆమెదే పై చేయి ఆమెకు మించి పాడగలిగే ఆడపిల్లలు మరెవరూ లేరు- ప్రతి రోజూ ప్రార్థన ఆమె చేతనే పాడించేవారు ఆమె పాటలంటే తనకు ఎంతో ఇష్టం! ఆమె చక్కని అందగత్తె కూడ

రజనీ! నీ పాటలు నాకు చాలా ఇష్టం!

నిజం?

నిజంగా?

మరయితే నీవు కూడ పాడరాదూ?

నీలాగ పాడలేనుగా?

నేర్పుతా! నేర్చుకో!

ఊహుఁ! నీవు పాడు- నేను వింటాను!

మరి నాకేమిస్తావు?

వరం!

వరమా? అంటే?

తల్చుకుంటే నెరవేరేవి?

అయితే నేను నిన్నే తల్చుకుంటాను!

ఎందుకని?

మనిద్దరం జత కదా?, అందుకని!"

భలే మంచిదానవు!

రా! ఆడుకుందాం!

ఆ రోజులు వేరు! లోకజ్ఞానం తెలియని రోజులు

పెద్దకాపు బలరామయ్యగారు నందకిషోర్ రజనీలను పైచదువుల కోసం పట్నం పంపే ప్రయత్నంలో వున్నారు నా చదువును గురించి అమ్మ బేజారెత్తి పోయింది అయ్యో! నాయనా మీ నాన్న సంపాదించే వ్యక్తి కాదు- ఇల్లే గడవని నా సంపాదనతో నిన్నెలారా! చదివించేది? నన్ను తన గుండెలకు హత్తుకుని ఏడ్చింది! వెక్కి వెక్కి పడుతూ!

అమ్మా! శాంతమ్మ తల్లీ! పెద్దయ్య గారు తవర్ని పిలుచుకు రమ్మన్నారండీ! బలరామయ్య గారి పెద్ద పాలేరు చంద్రయ్య పిలిచాడు శాంతమ్మని!

తనను వెంట బెట్టుకుని అమ్మ బలరామయ్య గారింటికి వెళ్ళింది అమ్మను చూచి పెదకాపుగారు శాంతమ్మా! మా చిరంజీవుల్ని పై చదువుల కొరకు బస్తీకి పంపుతున్నాను అక్కడ మా బావమరది పోలీస్ ఆఫీసర్! చాల మంచివాడు మా పిల్లలతో పాటు నీ కొడుకుని కూడ పంపించు- పిల్లవాడు తెలివైన వాడు- చదువుకుని ప్రయోజకు డౌతాడు! ఏం? అన్నారు

నాకు బాగా గుర్తు! అమ్మ నన్ను దగ్గఱకు తీసికొని ముద్దుపెట్టుకుంది- ఆడి బాబుని కూడ అడిగి చెప్తానయ్యగారూ! అంది

అది బాబు సంగతి నేను చూసుకుంటాగాని! నువ్వు మావాటేల పిల్లవాడిని ప్రయాణానికి సిద్ధం చేయించు! పిల్లవాడి చదువును గురించి నీవేమీ దిగులు పడవద్దు చదువు ఖర్చు తిండి ఖర్చు బట్టల ఖర్చు! అంతా మా పిల్లలతో పాటే సాగిపోతుంది అదంతా నేను చూసుకుంటాను



అంటూ కుర్చీలో నుండి లేచారాయన

ఆవిధంగా పైకి తెచ్చారాయన నన్ను! నా పూర్వ జన్మ సుకృతమే నాకు చదువులో ఎదురు లేకుండా కాపాడింది అన్నీ ఫస్టు క్లాసులో పాసైనాను ఐ ఎ ఎస్ చేసి కలెక్టరయ్యాను

నందకిషోర్ డాక్టరయ్యాడు రజని తెలుగు మరియు శాన్స్క్రిట్‌లో ఎం ఏ చేసి జర్నలిజంలో పేరు పొంది వుంది గొప్ప రచయిత్రి అయింది రేడియో ఆర్టిస్టు అపుడపుడూ టి వి లో కూడ ప్రోగ్రామ్సు యిస్తూ వుంటుంది నివాసం మద్రాసులో! నందకిషోర్ వద్ద!

రజనిని మేనమామ జగపతిరావు గారి కుమార్డు శ్యామసుందర్‌కు యిచ్చి వివాహం చేయించారు ఈ వివాహం పెద్దలందరికీ ఇష్టమయినది శ్యామసుందర్ కూడ పోస్టుగ్రాడ్యేట్ తండ్రి అభీష్టం మేరకు పోలీస్ డిపార్టుమెంటులో అపాయింట్ అయి సి ఐ గా చేసేవాడు ఎందుకనో వారి దాంపత్యం అన్యోన్యంగా కొనసాగలేదని నీలి దుమారం చెలరేగింది వారి కుటుంబానికి చాల సన్నిహితుడను గనుక నాకూ కొన్ని విషయాలు తెలుస్తూ వుండేవి

వృత్తి రీత్యానో ఫ్రెండ్సు సర్కిల్ వల్లనో అతడు తాగుడికి అలవాటు పడ్డాడు రజనికి యిలాంటివి గిట్టవు చాల రిజర్వుడుగా వుండేది ప్రతి విషయంలో! అతని అలవాట్లు నచ్చక భర్తతో అనురాగానికి దూరమవసాగింది ఇరువురిలో ఒకరిపై ఒకరికి ఆదరణ కరువయ్యింది

రజని రేడియోలో పాడటానికి అతను ఒప్పుకునే వాడు కాదు– తనకు పుట్టుకతో ప్రాప్తించిన కళను

మెరుగులు దిద్దుకోటానికి ప్రోత్సహించటానికి బదులు తన పాటలను తన రచనలను భర్త ఆదరించక పోవటంతో రజనికి అతనిపై ప్రేమానురాగాలు నశించినై! ఫలితంగా ఇరువురి మధ్య గాలి దుమారం ప్రారంభమై తుఫానుగా మారింది

ఓ నాటి వర్షపు రాత్రిలో బాగా తాగి వచ్చి ఇంట్లో అనవసరంగా గొడవ పెట్టుకుని రజని వీపంతా వచ్చుడి అయ్యేదాకా చావ బాదాడట! నోటికి వచ్చిన దుర్భాషలాడి అన్నం పళ్లెం బోర్లా కొట్టి అపస్మారకంగా పడిపోయాడట!

ఈ సంఘటనతో అవమానం భరించలేక రజని భర్తకు చెప్పకుండా వచ్చి పుట్టింట్లో మకాం పెట్టింది రజనికి వీపుమీద గాయాలు మానటానికి మూడు వారాలు పట్టింది ఇంత చదువుకుని రచయిత్రిగా పేరు తెచ్చుకుని మధురమైన కంఠంతో ప్రేక్షకలోకాన్ని ముగ్ధుల్ని గావిస్తున్న తనకు యిలాంటి త్రాగుబోతు భర్త దొరకటం నిజంగా గ్రేట్ మిస్‌ఫార్చ్యూన్! అనుకుందావిడ

చావటానికి సిద్ధపడతాగాని ఆ మూర్ఖునితో తన సంసారం ఇక సాగదని ఖచ్చితంగా చెప్పేసింది రజని తన పెద్దలతో! ఎవరు మాత్రం ఏం చేస్తారు? అతను ఈమెకు డైవోర్స్ యిచ్చి మరో వివాహం చేసుకున్నాడు రజని తన సోదరుడు నందకిషోర్ ఇంట్లో వుండసాగింది ఎపుడు నిద్ర పట్టిందో తెలియదు

రజని దేవకన్యలా వుంది- ఆమె సౌందర్యం అద్భుతం- తాను ఓ రాకుమారునిలా వున్నాడు- ఆమె గాలిలో తేలియాడుతూ నృత్యం చేస్తూంది- ఆలాపిస్తూంది

నీకు తెలుసుగదరా! నా మనసు!
మౌన మేలరా! చెలికాడా!
రారా! ఇటురారా! ఏలుకోరా!
మన్మథుడా! మనువాడరా!

నా మనసు నీ కొసమేరా! ఎన్ని
నాళ్ళుగా ఎదురు చూడనురా!
నాపై నీకు దయరాదేలరా!
వేగిరమ్ము రారా! నన్నందుకోరా!

వసంతమ్ము తొంగి చూసెను రా!
కోకిలమ్మ పాడుచున్నది రా!
ఈ ప్రకృతి కాంత నందుకోరా!
సౌందరా నీ దేవిని తెల్లవారకముందే!

ఆమె నన్ను ఏదో లోకంలోనికి తీసి కెళుతూంది- ఆమె వెంట నేను గాలిలో తేలిపోతున్నాను- ఆమె నాకు బాగా తెలుసు- నేనంటే ఎంతో ఇష్టం! నన్ను మాయాజాలంతో తన చుట్టూ తిప్పుతూంది తనలో నన్ను! ఆమె బాహువులు మధ్య! ఎత్తైన ఆమె పాలిండ్లపైన తన ముఖాన్ని దాచుకుంటుంది దివ్యమైన సుగంధ పరిమళంతో మైమరచి పోతున్నాను- ఆమె వెంట వెళ్లి పోతున్నాను ఇంద్రలోకంలోకి! ఆమె నయనాలు మీనాలు! ఆమె అధరాలు దొండపండ్లు! ఆమె చెక్కిళ్ళు గులాబి పువ్వులు! ఆమె పాలిండ్లు ఉన్నత శిఖరాలు- కందిరీగ నడుము ఆమెది ఆమె పిరుదులు ఇసుక దిన్నెలు- ఆమె నాట్యం చేస్తూంది ఎంతో మురిపెంగా! తాను తిలకిస్తున్నాడు- తనపై పారిజాత పుష్పాలు జిమ్ముతుందామె!

అలారంపీస్ మ్రోగటంతో మేల్కొంచాను ఏదో దివ్యమైన అనుభూతి నుండి యీవలికి వచ్చినట్టు అనిపించింది వా ట్ ఎ డ్రీమ్! రజనీ! నీవు నాతో! వచ్చేస్తున్నావు! తాను రాత్రి ఆమెను ఆమె పాటను ఆమెతో తన చిన్న నాటి విషయాలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ రంగుల కలలో విహరించాడు

అలారంపీస్‌లో టైం నాలుగు ఏడి చూపింది కాలకృత్యాలు స్నానం పూర్తి చేసి భగవద్గీతలో సంస్కృత శ్లోకాలు వల్లిస్తూ కూర్చున్నాను

శేఖరు రామస్వామి వేడివేడి కమ్మని టీ తెచ్చాడు టీని సిప్ చేస ప్రాతఃకాల ఉషోదయ గాలి తెరలను ఆస్వాదిస్తూ లాన్‌లో కూర్చున్నాను

పేపర్‌బాయ్ హిందూ ఆంగ్ల పత్రిక తెచ్చాడేమో! రామస్వామి తెచ్చి నా ఎదురుగా వున్న లాకర్‌పై వుంచివెళ్ళిపోయాడు

పేపర్లో న్యూస్ చదువుతున్నాను! కాని మాటిమాటికీ రజని గుర్తుకు వస్తూంది! వెన్నెల వెలుగులా గోదావరి వరదలా చిరు గాలి తిమ్మెరలా పూల సౌరభంలా దేవకన్యలా ఆమె రూపమే మనస్సులో మెదులాడుతుంది

అయ్యగారూ! గుర్తుచేయమన్నారు తమరు సింహాచలం వెళ్లాలన్నారు!

అవును

డ్రైవరు కారు తెచ్చివుంచాడు బాబుగారూ? రామస్వామి నెమ్మదిగా అన్నాడు

నేను లేచి లోనికి వెళ్లాను డ్రస్ చేసుకుని వచ్చి కార్లో కూర్చున్నాను కారుముందుకు కదిలింది

విమానాశ్రయంలో నందకిషోర్ అతనిభార్య మాలతితో పాటు వాడిచెల్లెలు రజనిని కూడ చూచి చాలా సంబరపడిపోయాను

అంతా నాకు విష్ చేశారు

ఏమిటి? పరాయివాణ్ణా?

అదికాదు జిల్లా అధికారివి గౌరవించటం మా విధి అన్నాడు నందకిషోర్ వారిని చూశాక నాకు ఎంతో ఆనందం కలిగింది రజని నేను నందకుమార్ చిన్నతనంలో ఒకే బడిలో చదువుకున్నాం! ఇప్పుడిలా ఎదిగిపోయాం! నిజంగా ఎంత మధురమైన క్షణాలు

విమల్ డ్రెస్‌లో వున్నాడు నందకిషోర్! ఏష్‌కలర్ పాంటు కోటు తెల్ల షర్టుమీద నెక్‌టై బ్లూ కలర్‌ది బిగించాడు నీట్‌గా హుందాగా వున్నాడు


మాలతి బన్‌ముడి వేసింది ఎర్రని కనకాంబరాలు ముడిచుట్టూ మాల బిగించింది స్కైకలర్ అమెరికన్ జార్జెట్ శారీ! అదే రంగు బ్లౌజు! హైహీల్సు ఎర్రరంగు అందగత్తె అతనితోపాటు డాక్టర్! దంపతు లిరువురూ మంచి ప్రొఫెషన్‌లో వున్నారు

రజని చిలకపచ్చ జపాన్ జార్జెట్ శారీలో దేవకన్యలా వుంది తెల్లని జామ పండులా వుంది పెదవులకు ఎర్రని లిప్‌స్టిక్ పూసింది ఎయిర్‌హోస్టెస్‌లా పైకి దువ్వేసి వెనుక జుట్టుకి ఎలాస్టిక్ బ్యాండ్ టై చేసింది గుర్రం తోకలా వున్నాయి తల వెంట్రుకలు బంగారం పూతలా వున్న పల్చని ఆకు చెప్పులు-నల్ల కళ్ళజోడులో టీవిగా వుంది గ్రీకు సుందరిలా!

పరస్పరం మ్లాడుకున్నాక అందరం కార్లో కూర్చున్నాము వెనుకసీట్లో మాలతి రజని ఫ్రంట్ సీట్లో నందకిషోర్ కూర్చున్నారు నేను కారు డ్రైవ్‌చేస్తూ బంగళాకు పోనిచ్చాను

భోజనాల సమయంలో అన్నాను నందకిషోర్‌తో! నీ లెటర్‌లో రజని వస్తున్నట్టు వ్రాయలేదు కదూ? అంటూ రజని కళ్ళల్లోకి చూశాను రజని నావంక చూసి చిన్నగానవ్వింది

అవును ముందు చెప్పలేదు! ప్రోగ్రాము వుంటయేమో ననుకుంది! మేము వచ్చేటప్పుడు



తనూ వస్తానంది! అన్నాడు నందకిషోర్

నైస్ లొకేషన్! అందరూరావడమే మంచిది అన్నాను రజని మళ్ళీ నావంక చూచి అన్నం నములుతూ అదోలా నవ్వింది

రాత్రి భోజనాలయాక టి వి ప్రోగ్రామ్ము చూశాము మొన్న నీ పాట విన్నాను రజనీ? చాలా బాగుంది ఆలాపన! అన్నాను

థ్యాంక్యూ

నందకిషోర్ మాలతి దంపతులకు రజనికి వేరువేరు గెస్టు హౌసేలు ఏర్పాటు చేయించాము

రెండు రోజులు కులాసాగా గడిపాము–మాలతి కిషోర్ దూరంగా లాన్‌లో మాట్లాడుకుంటుంటే రజని తలవని తలంపుగా నావైపు వస్తూ టాయిలెట్ గదిలోకి వెళ్ళబోతూ; నేను రమ్మని సంజ్ఞ చేయటంతో వచ్చి కుర్చీలో కూర్చుంది

రజనీ!! నీ నుండి నాకు కబుర్లు ఏమీ లేవా?

మీరు పెద్ద ఆఫీసర్!! మీతో మాట్లాడగలనా? అంది

రచయిత్రివి కదూ! వ్రాయటమే వస్తుందా? అన్నాను

"మిమ్మల్ని చూడాలనే వచ్చాను! నిజానికి కృతజ్ఞుణ్ణి

'అన్నయ్య వదినె వస్తున్నారు! లేచి లోనికెళ్ళింది రజని వెళ్ళినవైపే చూస్తుండి పోయాను అరనిమిషంలో మాలతి కిషోర్ వచ్చి నాప్రక్క కుర్చీల కూర్చున్నారు వెంటనే మరల రజని వచ్చి ఏమీ ఎరగనట్లు ఒక కుర్చీలో కూర్చుంది

రామస్వామి అందరికీ బిస్కెట్లు టీ అందించాడు

వాళ్ళు బయలుదేరే రోజున సింహాచలం నుండి తెప్పించిన పనసకాయలు నాలుగు పాక్ చేయించాడు రామస్వామి ముగ్గురికీ మూడు పర్సులిచ్చాను అయిదువేలుంచాను ప్రతి పర్సులో

ఏమిటివి?ఎందుకివి? కిషోర్ అడిగేడు

మద్రాసు వెళ్ళాక మీకు ఇష్టమైన బట్టలు తెచ్చుకోండి! అన్నాను

## జవరాలు

ప్రదీప్! ఏమిటి? నీవుకూడా ఇలా?

కిషోర్!! నేను నీ చిన్ననాటి స్నేహితుణ్ని! నీవు నా కోసం అంతదూరం నుండి వచ్చావు మీ నాన్నగారు నాకు చేసిన సహాయం ఎన్ని జన్మలకైనా మరువరానిది మీ కుటుంబానికి నేను ఏంచేస్తే ఋణం తీరుతుంది

నీవు ఎంతఎదిగినా నీ మనస్సు వెన్నపూస! నిన్ను కూడ ఒకింటివాడిని చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాను కిషోర్ నా చేతిని అతని చేతిలోకి తీసుకున్నాడు

వాళ్ళు ఎక్కిన విమానం గాలిలో ఎగిరిపోయింది

నేను బంగళాకు వెళ్ళాక రామస్వామి ఒక కవరు తెచ్చి రజని అమ్మాయిగారు మీకిమ్మన్నారు బాబుగారూ! అంటూ కవరు నాకు యిచ్చాడు– అసక్తిగా తీసుకున్నాను

నాగదిలో కెళ్ళి కుర్చీలో కూర్చుని కవరు చించాను అందులో రెండు కాగితాలు విడివిడిగా మడతలు పెట్టివున్నాయి ఆత్రుతగా మడతలు విప్పి చూశాను

ఒకటి తాను రజనికి ఏనాడో వ్రాసిన లెటరు రజని పెండ్లి శ్యామసుందర్‌తో కాకముందు తాను ఆమెకు వ్రాసిన ప్రేమలేఖ అది

డియర్ రజనీ!

నా మనస్సు నీకు తెలుసు! అలాగే నీ మనస్సు నాకు తెలుసు మనిద్దరి భావాలూ ఒకటే! ఇరువురం యవ్వనంలో అడుగు పెట్టాం! నీవు ధనవంతుల బిడ్డవి! నీవు నన్ను అపార్థం చేసికుంటావని అనుకోను నీవు నాలో వున్నావు నిన్ను ప్రేమిస్తున్నాను– నీ మనోభావం కూడ తెలుసు నాకూ ధైర్యం వస్తుంది నీవు ఇష్టపడితే మీ అన్నయ్యకు చెపుతాను అతని వద్ద నాకు చాల చొరవుంది ఇది నిజం! నీ సమాధానం కొరకు వేచి వుంటాను

ఇట్లు
ప్రదీప్

## "ప్రభవ గీతి"

పండుగకు పుట్టినింటికి వచ్చినట్లు
పండు ముత్తైదువైవచ్చి ప్రభవ మిపుడు
బొర బహుకాల దర్శనానందమునను–
స్మృతులు బరువయ్యె వాసంత గతులుతో చి–

పూలపుప్పొళ్ళఁదే నెలజాలు కలిపి
అలికి కొన్నవి చెట్లు పత్రాంగణముల
కోయిలలు– తుమ్మెదలు గొంతు కోసలు విసరి
రాగ మాలిక లల్లి తోరణముఁగట్టి

చైత్ర రథమును –డిగ్గి –హాసమున వచ్చి
పిన్న పెద్దల సేమమ్ము పేరు పేరు
అడిగి కొనునట్టి వట్టి యాప్యాయ మూర్తి!
అబ్ద సంతతిలో తొలియాడు బిడ్డ!

దాడి మీసము కుంకుమ తరుణ రేఖ
చిగురు చీరయు – పుప్పొడి చిందు పసుపు
నాల్గు మదారపూలు కొప్పులిడ మదిని
పొంగి పోయెడు తెలుగింటి ముద్దరాలు!!

ఏదొ యున్నంతలో చేసి చేదువేప
పచ్చడినె పెట్ట– మెసవి శుభాన్వితంపు
మదుర మదురాక్షరాశీస్సు మాలఁజల్లు
ప్రభవ ప్రబలిల్ల దిగ్జయ ప్రథిత మగుత!!

—బులుసు వేంకటేశ్వర్లు

ఆ ఉత్తరం మళ్ళీ ఈనాడు చదువుకుని నవ్వుకున్నాను యవ్వన దశలోని మనస్సులోని భావం ఆనాడు ఆమెకు ప్రేమ లేఖ ద్వారా తెల్పినాను– కాని ఆమె నుండి జవాబు రాలేదు– ఎంతో దిగులు పడ్డాను ఆమెకు శ్యామసుందర్‌తో వివాహం జరగటం! ఆపైన వారి దాంపత్యంలో కీచులాటలు– చివరికి డైవోర్స్! జరిగిన కథ

మరోలెటరు– రజని ఈనాటికి నాకు వ్రాసిన జవాబు–

డియర్ ప్రదీప్!

ఆ నాడు మీ లెటరు చదువుకుని ఎంతో మురిశాను– కాని మా పెద్దలు శ్యామసుందర్‌తో నా వివాహం నిశ్చయించారు– పెద్దలు చేస్తున్న నా పెళ్ళికి ఎలా ఎదురు తిరగాలో ధైర్యం చాల లేదు ఆనాడు నాన్నగారు బ్రతికి వున్నారు ఆయనకు ఎలా చెప్పగలను? అలాగే అన్నయ్యకు కూడా! విధిని విధాత కూడ తప్పించలేడు అదొక పీడ కల! ఇపుడు మీ భార్య నవటానికి సిద్ధంగా వున్నాను– అన్నయ్యతో మా ట్లాడండి! మీ కొరకు ఎదురు చూస్తూ వుంటాను

ఇట్లు
మీ రజని

రజని జవాబు నాలో దివ్యశక్తిని చేకూర్చింది నా ఎదలో కోటి దీపాలు వెలిగాయి– ఆ వెలుగులో అనంతకోటి రజనీలు ప్రకాశిస్తున్నారు □

